క్లుప్తంగా

5నుంచి గీత కార్మికులకు సేఫ్టీ మోకుల పంపిణీ

కోదాడరూరల్ : పట్టణంలో ఈనెల 5నుంచి గీత కార్మికులకు సేఫ్టీ మోకులు పంపిణీ చేయనున్నట్లు కౌండిన్య సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు కెఎల్ఎన్ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గానికి 100మోకుల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని, మంత్రి ఉత్తమ్ కుమారెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

మఠంపల్లి ఎంపీడీఓగా హరిసింగ్



మఠంపల్లి : మండల నూతన ఎంపీడీఓగా హరిసింగ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మోతె ఎంపీడీఓ పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ప్రస్తుతం మండల ఎంపీడీఓగా పనిచేస్తున్న ఆంజనేయులు మోతె మండలానికి బదిలీ అయ్యారు.

6న మంత్రి ఉత్తమ్ రాక

హుజూర్‌నగర్ : రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈనెల 6న హుజూర్‌నగర్‌లో పర్యటించనున్నట్లు ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద నిర్మాణంలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను, క్రైస్తవ శ్మశానవాటికను పరిశీలించనున్నారు. అదే విధంగా టౌన్‌హాల్, డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని మంత్రి సందర్శించనున్నట్లు తెలిపారు.

నూతన కమిటీల ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు, రైతులు

కోదాడరూరల్ : మండల పరిధిలోని రామలక్ష్మీపురంలో రైతు సంఘాల నూతన గ్రామ కమిటీలను కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డా వెంకటయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. రైతు సంఘం గ్రామ అధ్యక్షుడిగా దేశిరెడ్డి సైదిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా అన్నెం నరసింహారెడ్డి, కార్యదర్శులుగా ఉల్లెందుల భాస్కర్, సహాయ కార్యదర్శిగా సత్యనారాయణరెడ్డి, భిక్షమరెడ్డి ఎన్నికయ్యారు. అదే విధంగా కౌలు రైతు సంఘం గ్రామ అధ్యక్షుడిగా అన్నెం ప్రవీణ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా తుపాకుల రామయ్య, కార్యదర్శిగా గంగిరెడ్డి అంజిరెడ్డి, సహాయ కార్యదర్శిగా కోటిరెడ్డి, వెంకటరెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గంగిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, వెంగళరెడ్డి, రామిరెడ్డి, పాపిరెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అర్చకుడు నరసింహాచార్యులు మృతికి సంతాపం



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి ఆలయ అర్చకుడు పీవీ నరసింహాచార్యులు మృతి పట్ల శుక్రవారం మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నివాళులర్పించారు. అనంతరం నర్సింహాచార్యులు కుమారుడు అయ్యప్పాచార్యులు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మఠంపల్లి మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, తూమాటి శ్రీనివాసాచార్యులు, అయ్యప్పాచార్యులు, వెంకటశివ, మురళీమోహన్ తదితరులున్నారు.

యువత సమాజ మార్పు కోసం పోరాడాలి



కరపత్రాలు విడుదల చేస్తున్న ఎస్ఐ

మునగాల : సమాజంలో పేరుకుపోయిన రుగ్మతలు పోవాలంటే యువత సమాజం మార్పు కోసం పోరాటంలోకి రావాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్ పిలుపునిచ్చారు. డ్రగ్స్ నిరోధక చర్యలపై డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రచురించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం నవీన్ విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ సతీష్, వట్టెపు చినసైదులు, మండల కార్యదర్శి గడ్డం వినోద్ పాల్గొన్నారు.

ఘనంగా మాసకల్యాణం

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీ ఇష్ట కామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం మాస కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు దేవాలయంలో స్వామివార్ల విగ్రహాలకు పూలతో, పట్టువస్త్రాలతో అందంగా అలంకరించారు. అనంతరం పుణ్యావచనం, పంచామృతాభిషేకాలు, మహాణ్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి కల్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ, శంభిరెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆయకట్టులో ముమ్మరంగా వరినాట్లు

- సాగర్ ఎడమకాల్వకు నీటి విడుదల
- బోర్లు, బావుల కింద సాగులో నిమగ్నమైన రైతులు
- 8వేల ఎకరాలలో వరిసాగు



ఆయకట్టులో వరినాట్లు వేస్తున్న కూలీలు

మునగాల : నాగార్జునసాగర్ ఎడమకాల్వకు ప్రస్తుత వానాకాలం సీజన్‌లో ప్రభుత్వం సాగు నీటిని విడుదల చేయడంతోఆయకట్టు రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుంది. గత ఏడాదిలో సాగర్ ప్రాజెక్ట్‌కు నీరు రాకపోవడంతో రెండు సీజన్లలో ఆయకట్టుకు ప్రభుత్వం సాగునీరు విడుదల చేయలేదు. దీంతో వేలాది ఎకరాల సాగుభూములు బీడు భూములుగానే ఉన్నాయి. మండల వ్యాప్తంగా సాగర్ ఎడమకాలువ పరిధిలో ఆయకట్టు కింద సుమారు 8ఎకరాలు సాగు భూములు ఉండగా గత ఏడాది ఆయకట్టు పరిధిలో బోర్లు, బావుల కింద సుమారు 2వేల ఎకరాలు మాత్రమే రైతులు సాగుచేశారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో నెలరోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆయకట్టు పరిధిలోని బోర్లు, బావుల కింద రైతాంగం వరినాట్లు ముమ్మరంగా వేస్తున్నారు. కాగా శుక్రవారం సాగర్ ఎడమ కాలువకు సాగునీటిని విడుదల చేస్తుండడంతో ఆయకట్టు రైతాంగం వానాకాలం సాగుకు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. ఏది ఏమైనా ఆయకట్టు రైతాంగం ఆనందంలో ఉండిపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం రావడంతో ఒకవైపు రుణమాఫీ, మరోవైపు సాగునీటి విడుదలతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎడమకాల్వకు నీటి విడుదల హర్షణీయం



సాగర్ ఎడమకాల్వకు ప్రస్తుత సీజన్‌కు సాగు నీటిని విడుదల చేయడం హర్షణీయం. ప్రస్తుతం నాకున్న రెండున్నర ఎకరాలతో పాటు మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాను. ప్రస్తుతం వర్షాలకు ఐదు ఎకరాలు నాట్లు పూర్తయ్యాయి. సాగర్‌నీటి విడుదలతో వానాకాలంలో పంట చేతికి అందినంత సంతోషంగా ఉంది.

– దేవరం శ్రీనివాసరెడ్డి, మునగాల

పది ఎకరాలు కౌలుకు చేస్తున్నాను



గత ఏడాది పదిఎకరాల భూమని నేను కౌలుకు తీసుకున్నాను. కాని గత ఏడాది సాగర్ ఎడమ కాల్వకు సాగునీటిని విడుదల చేయకపోవడంతో ఖాళీగా ఉన్నాను. ప్రస్తుతం సాగు నీరు విడుదల చేస్తున్నందున పది ఎకరాలలో వరినాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నాం. ఎడమకాల్వకు నీటిని విడుదల చేయడం ఆనందంగా ఉంది.

– చేగొండి వెంకన్న, బరాఖత్‌గూడెం

ఈఏడు నీటి విడుదల ఊహించలేదు



ఎడమకాల్వ పరిధిలోని ఆర్–9ఎత్తిపోతల పథకం కింద మాకు మూడున్నర ఎకరాల భూమి ఉంది. గత ఏడాది బీడుగానే ఉంది. ఈ ఏడు రూ.2లక్షల వెచ్చించి రెండు బోర్లు వేశాను. అయినప్పటికీ ఆశించినంత నీరు లేదు. ప్రస్తుతం సాగర్ నీటితో మూడున్నర ఎకరాలు సాగులోకి వస్తుంది. సాగర్ ఎడమకాల్వకు ఈ ఏడు నీటి విడుదల చేస్తారని నేను ఊహించలేదు.

– దేవరం అమృతారెడ్డి, మునగాల

జాన్‌పహాడ్ లిఫ్టు నిర్మాణ స్థలం పరిశీలన



లిఫ్టు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ

పాలకవీడు : మండలంలోని గుండెబోయినగూడెం రెవెన్యూ పరిధిలో కృష్ణానదిపై నిర్మిస్తున్న జాన్‌పహాడ్ లిఫ్టు ప్రాంతాన్ని హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృష్ణానదిపై రూ.174కోట్లతో లిఫ్టు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. దీంతో 5.20ఎకరాల భూమిని రైతులు కోల్పోతున్నట్లు తెలిపారు. అనంతరం బాధిత రైతులతో మాట్లాడారు. రైతులకు నష్టం జరగకుండా పరిహారం అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. అంతకు ముందు ఆయన మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో లిఫ్టు నిర్మాణం జరిగే భూముల రికార్డులను పరిశీలించారు. అధికారులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీదేవి, డీటీ కమలాకర్, ఇరిగేషన్ ఏఈ కుమరయ్య, రైతులు తదితరులున్నారు.

రొమ్ము క్యాన్సర్‌పై మహిళలకు అవగాహన



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, డాక్టర్ మాధవి తదితరులు

హుజూర్‌నగర్‌రూరల్ : రొమ్ము క్యాన్సర్ పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ మాధవీరవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వేపలసింగారంలో వికాస తరంగిణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు కొత్త కళావతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపులో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలు గర్భసంచి ముఖద్వారం పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. అనంతరం దాతలు కాకర్ల శ్రీనివాస్–చైతన్య దంపతుల సహకారంతో 182మంది మహిళలకు ఉచిత గర్భసంచి ముఖద్వారం, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి, కార్యదర్శి గిరిజాకుమారి, భారతమ్మ, సోమలక్ష్మి, విజయలక్ష్మి, భవానీ, పద్మ, కళావతి, పలువురు మహిళలు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం



మఠంపల్లి : సంబరాలలో పాల్గొన్న కాంగ్రెస్ ఎస్సీసెల్ నాయకులు

హుజూర్‌నగర్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయమని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని టౌన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలో 5న బైక్‌లతో భారీగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆరోన్, భిక్షం, ప్రసాద్, చంద్రయ్య, విశాఖ, రాకేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు

చిలుకూరు : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడాన్ని హర్షిస్తూ శుక్రవారం మండలంలోని జెర్రిపోతులగూడెంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు రెమిడాల రాజు, కాంపాటి వెంకటయ్య, మాతంగి మురళీ, రెడపంగు మహేష్, మాతంగి ఉపేందర్, నవీన్, వీరయ్య, కాశయ్య పాల్గొన్నారు.

మఠంపల్లి : ఎస్సీ వర్గీకరణను తెలంగాణలో అమలు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు, కాంగ్రెస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు మాతంగి జోజి, మాజీ సర్పంచ్ కృపానందం, మాజీ ఎంపీటీసీలు ప్రభుదాసు, సామేలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దైదా రాయలు, నాయకులు గురువయ్య, భాస్కర్ తదితరులున్నారు.

సిరిపురంలో స్వీట్ల పంపిణీ

నడిగూడెం : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తూ శుక్రవారం మండల పరిధిలోని సిరిపురంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు దున్నా శ్రీనివాస్, ఎంఎస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్ పందిటి నవీన్‌కుమార్, నాయకులు తిరపయ్య, నరహరి, రమేష్ ఉన్నారు.

కోదాడరూరల్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును హర్షిస్తూ పట్టణంలో మాదిగ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఎంజేఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు నిర్వహించారు. ఎస్సీల రిజర్వేషన్‌ల కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసినట్లు పలువురు ఎంజేఎఫ్ నాయకులు గుర్తుచేశారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తోటపల్లి నాగరాజు, పిడమర్తి గాంధీ, రఘు, చీమ శేఖర్, బుచ్చి రాములు, ఏపూరి సునీల్ ఉన్నారు.

తల్లిపాలలో రోగనిరోధక శక్తి అధికం



హుజూర్‌నగర్ : తల్లిపాల వారోత్సవాల్లో మాట్లాడుతున్న స్త్రీవైద్య నిపుణులు



చిలుకూరు : అంగన్‌వాడీ కేంద్రంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ సునీత

హుజూర్‌నగర్ : పుట్టిన వెంటనే పిల్లలకు తల్లిపాలు తాపిస్తే వారిలో రోగనిరోధక శక్తి అధికంగా ఉంటుందని స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ వనజ, డాక్టర్ సింధు, డాక్టర్ రజని అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని 5వ, 7వ, 10వ అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆస్పత్రిలో గర్భిణులకు, తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఆకుల రజిని, ఇట్టిమల్ల రేణుక, మీసాల నాగమణి, ఆయాలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణ పరిధిలోని మాధవరాయినిగూడెంతో పాటు 1వ, 4వ, 13వ అంగన్‌వాడీ సెంటర్‌లో కూడా తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమాలలో ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

చిలుకూరు : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునీత అన్నారు. శుక్రవారం చిలుకూరు అంగన్‌వాడీ కేంద్రం–4లో నిర్వహించిన తల్లివారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, అంగన్‌వాడీ టీచర్ కవిత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాపించాలి

గరిడేపల్లి : పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రుపాలు తాపించాలని కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త సుగంధి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రకుంట గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, పాలిచ్చే తల్లులకు తల్లిపాల విశిష్టతను తెలియజేశారు. ఆరు నెలల వరకు తల్లిపాలు తాగించాలని ఆ తర్వాత అనుబంధ ఆహారంగా పోషకాహారం తినిపిస్తూ రెండు సంవత్సరాల వరకు బిడ్డకు పాలు ఇవ్వాలన్నారు. అదే విధంగా మండల పరిధిలోని కీతవారిగూడెంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచరు, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

మఠంపల్లి : తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని మండల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌నాయక్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో వైద్యసిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశాలు నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించి పీహెచ్‌సీలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

నేరేడుచర్ల : పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని దిర్శించర్ల, సోమారం అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచరు ఎలిజిబెత్, వెంకటరమణ, చంద్రకళ, సంధ్య, ఏఎస్ఎం జానకమ్మ, సాక్షి జయమ్మ, ఎంపీహెచ్ఎస్ మౌనిక, స్వరూప, ఆశావర్కర్లు మాధవి, రాజ్యశ్రీ, గర్భిణులు, బాలింతలు తదితరులున్నారు.

ముర్రుపాలు బిడ్డకు ఆరోగ్యం

మునగాల : అప్పుడే పుట్టినబిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టిస్తే ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ టీచర్ బెజవాడ శ్రీలత అన్నారు. శుక్రవారం మండలంలోని రేపాల అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో రేపాల పీహెచ్‌సీ సూపర్‌వైజర్ జయమ్మ, ఏఎన్ఎంలు పద్మ, పావని, ఆశాకార్యకర్త జ్యోతి ఉన్నారు.

బీసీ కులగణన చేపట్టాలని ఆర్డీఓకు వినతి



కోదాడరూరల్ : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కోదాడరూరల్ : దేశ జనాభాలో 50శాతం ఉన్న బీసీలకు ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో 42శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాయంలో బీసీ కులగణన చేపట్టాలని కోరుతూ ఆర్డీఓ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం కులగణనతో బలహీన వర్గాలను గుర్తించి వారికి అనుకూలంగా రిజర్వేషన్‌లు అమలు చేయాలన్నారు. బీసీలు ఐక్యంగా ఉండి ఉద్యమాలు చేయడంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొలంపల్లి సుధాకర్‌గౌడ్, మేక నాగేశ్వరరావు, నవీన్, సతీష్ ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలి

నేరేడుచర్ల : కేంద్ర ప్రభుత్వం జనగణనలో కుల గణనను చేపట్టి, తక్షణమే పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనుంజయనాయుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో వెనుకబడిన వర్గాల వారికి చెందిన ప్రజలు ఎక్కువ శాతం ఉన్నారని, జనాభాలో వారి నిష్పత్తికి తగిన ప్రయోజనాలు ఇవ్వాలన్నారు. విద్యా, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమానమైన వాటా ఇవ్వాలన్నారు. కులాల వారీగా జనాభా లెక్కలు లేకపోవడంతో బీసీల సంక్షేమం, వారి అభివృద్ధి కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన



నేరేడుచర్ల : అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం చింతలపాలెం మండలంలోని తమ్మారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

యువత చెడువ్యసనాల బారిన పడొద్దు

మేళ్లచెరువు : యువత చెడువ్యసనాల బారిన పడొద్దని కోదాడ రూరల్ సీఐ రజితరెడ్డి, ఎస్ఐ.పరమేష్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర విద్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

నేరేడుచర్ల : సెల్‌ఫోన్లకు బందీ అయ్యి విద్యార్థులు తమ మేధస్సును కోల్పోవద్దని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్పందన జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలు, డ్రగ్స్, ఫోక్సో నేరాలపై జరిగిన అవగాహన సదస్సుల్లో పాల్గొని మాట్లాడారు. యువత గంజాయి వాడటంతో విచక్షణను పూర్తిగా కోల్పోతారని, మానవ సంబంధాలు పూర్తిగా దెబ్బతింటాయన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు, కళాశాల కరస్పాండెంట్ ప్రవీణ్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు ఆంజనేయులు, శ్రీనివాసాచారి, లింగారెడ్డి, ప్రభాకర్, నగేష్, శ్రీను, పోలీస్ సిబ్బంది విష్ణు తదితరులున్నారు.

గుర్రంబోడుతండా భూముల ఆక్రమణలపై స్పందించాలి

మఠంపల్లి : మండలంలోని గుర్రంబోడుతండా సమీపంలో గల 540 సర్వేనంబర్‌లోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ముంపుకు గురైన గిరిజనుల పునరావాస భూముల ఆక్రమణలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలని గుర్రంబోడు తండాకు చెందిన భూపరిరక్షణ సమితి అధ్యక్షుడు, న్యాయవాది ఇస్లావత్ బాలాజీనాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో న్యాయవాది జయ వింధ్యాల, బాలకిషన్, లాలూనాయక్, తదితర ప్రజాసంఘాల, పౌర హక్కుల, వివిధ పార్టీల నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెంటనే గుర్రంబోడు భూములను గిరిజనులకు పట్టాలు అందేలా కృషిచేయాలని కోరారు.

ఆలయ అభివృద్ధికి సహకరించాలని వినతి

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లి గ్రామంలో గల శ్రీరుక్మిణీ, సత్యభామా సమేత శ్రీవేణుగోపాల స్వామి దేవాలయ అభివృద్ధి సహకారం అందించాలని శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఆలయానికి సింహద్వారం ఏర్పాటు, సమీప స్థలాలను ఆలయానికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు మాజీ జెడ్పీటీసీ అరుణా సైదులు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కొండేటి రామిరెడ్డి తెలిపారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు. కలిసిన వారిలో మద్ది హుస్సేన్‌రెడ్డి, మోడె లింగయ్యయాదవ్, వీరారెడ్డి, ఆలయ ఈఓ ఎంపీ లక్ష్మణ్‌రావు, తదితరులున్నారు.

హామీలు అమలు చేయాలని ధర్నా



ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

కోదాడరూరల్ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ఏడు నెలలు గడుస్తున్నా నేటికి ఎక్కువ హామీలు అమలు చేయలేదన్నారు. మహిళలకు రూ.2500 నగదు, పేదవాడి ఇంటి నిర్మాణం, నూతన రేషన్ కార్డులను మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వాసపుల్లయ్య, సయ్యద్ హుస్సేన్, కరుణాకర్, లక్ష్మి, పావని, రేష్మా, సత్య, సైదమ్మ, రజాక్, రమణ, శ్యామల తదితరులు ఉన్నారు.

మాసశివరాత్రి వేడుకలు

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గల శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం మాసశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకదశ రుద్రాభిషేకం, బిల్వార్చనం, సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమ పూజ, నవవిధహారతులు, విశేష పుష్పాలంకరణ, శ్రీలక్ష్మి గణపతి రుద్ర నవగ్రహ వాస్తు హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలేల్లి సూరయ్య దంపతులు, దేవాలయ సభ్యులు, మహిళా భక్తులు అభిషేకం, అర్చన హోమం కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పురోహితులు రాయప్రోలు శ్రీరామయ్య శర్మ, భద్రయ్యశర్మ, ఉపేంద్రశర్మ పాల్గొన్నారు.

రుణమాఫీ చేయడం హర్షణీయం

చిలుకూరు : ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడం హర్షణీయమని చిలుకూరు ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ అలసకాని జనార్దన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.సొసైటీ పరిధిలో మొదటి విడతలో 1069 రైతులకు రూ.3కోట్ల 57లక్షలు, రెండో విడతలో 307మంది రైతులకు రూ.కోటి 85లక్షలు మాఫీ వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ సీజన్‌కు సంబంధించి ఎరువులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో సీఈఓ చిలువేరు లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు కస్తూరి సైదులు, సోమయ్య, సైదులు, రాంబాబు, శ్రీహరి, రాములు, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఉదయ్‌కుమార్ మృతి బాధాకరం

గరిడేపల్లి : మండలంలోని మర్రికుంట గ్రామానికి చెందిన జాతీయ కౌన్సిల్ సభ్యుడు దివంగత రామినేని ప్రభాకర్ కుమారుడు ఉదయ్‌కుమార్ మృతి బాధాకరమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, జాతీయ కిసాన్ మోర్చా కౌన్సిల్ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయ్‌కుమార్ దశదిన కర్మకు హాజరై వారు మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి, చల్లా శ్రీలతరెడ్డి, మండల అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య, పాలిశెట్టి అంజయ్య, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

మేళ్లచెరువు : మండల కేంద్రానికి చెందిన పత్తి ఈశ్వర్‌ప్రసాద్ అనే బాలుడు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. అతడి వైద్యఖర్చులకు స్థానిక ఐడియల్ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు శుక్రవారం రూ.10వేల ఆర్థికసాయాన్ని బాలుడి తల్లిదండ్రులకు అందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్‌వీ.రమణకుమార్, ఉపాధ్యాయులు రాజశేఖర్, నాగలక్ష్మి తదితరులున్నారు.

కోదాడరూరల్ : పట్టణంలోని నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన గుండా శ్రీనివాసరావు కుమార్తె ఉన్నత చదువుల నిమిత్తం వాసవీ క్లబ్ స్టార్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.9వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు రాయపుడి వెంకటనారాయణ, వాసవీ క్లబ్ స్టార్‌క్లబ్ అధ్యక్షుడు వంగవీటి నాగరాజు, సెక్రటరీ చిత్తలూరి భాస్కర్‌రావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, రీజయన్ చైర్మన్ చల్లా లక్ష్మీనర్సయ్య, విజయశేఖర్, సతీష్, శ్రీనివాసరావు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

హుజూర్‌నగర్ : పట్టణంలోని చైతన్యస్కూల్‌లో 1998– 99లో పదోతరగతి చదువుకున్న గుండు శివ ఇటీవల అకాల మరణం చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి పూర్వవిద్యార్థులు సులువ శ్రీను, ఇస్మాయిల్, కొండేటి శ్రీనివాస్ తదితరులు కలిసి స్నేహితుల నుంచి రూ.78వేలు జమచేసి పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి యల్లారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం మృతుడి భార్య వాణికి ఆర్థికసాయంగా అందజేశారు.

అక్రమ అరెస్టులు సరికాదు

మఠంపల్లి : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీష్‌రావుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీఆర్ఎస్ మండల మాజీ సర్పంచ్‌లను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకుడు, యాతవాకిల్ల మాజీ సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పలువురు అరెస్టయిన మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బారెడ్డి సీతారామిరెడ్డి, టీక్యానాయక్ తదితరులున్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి

నడిగూడెం : మండలంలోని సిరిపురం గ్రామంలో గల 311సర్వే నంబర్‌లోని ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని శుక్రవారం ఆ గ్రామానికి చెందిన దళిత కాలనీవాసులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన పలువురు భూమిని కబ్జా చేసి, సాగు చేస్తున్నారన్నారు. అనంతరం తహసీల్దార్ సరితకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రమేష్, తిరపయ్య, నరహరి, పెదరాములు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వైద్యశిబిరంలో పాల్గొన్న చైర్మన్ ప్రకాశ్, సిబ్బంది

నేరేడుచర్ల : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైద్యాధికారిని నాగిని అన్నారు. శుక్రవారం పట్టణంలోని రెండోవార్డులో నిర్వహించిన ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఐక్యపాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రణపంగ నాగయ్య, భరత్, నగేష్, రామ్‌రెడ్డి, మున్సిపల్, సిబ్బంది తదితరులున్నారు.